GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 20-10-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# యువతిగా నటిస్తూ హనీట్రాప్

## వందల మంది బాధితులు ఉన్నట్లు గుర్తించిన పోలీసులు

## నిందితుడి ఫోన్‌లో వేలకొద్ది వాట్సాప్ చాటింగ్‌లు

## హనీట్రాప్‌ను ఛేదించిన చార్మినార్ జోన్ పోలీసులు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరిగిన ఈ హనీట్రాప్‌ను చార్మినార్ జోన్ పోలీసులు ఛేదించారు. నిందితుడిని అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను చార్మినార్ జోన్ డీసీపీ కిరణ్ ప్రభాకర్ ఖరే సోమవారం మీడియాకు వెల్లడించారు. నిందితుడిని మీడియా ముందు ప్రవేశపెట్టి అతని నేరచరిత్రను వివరించారు. పోలీసులు అరెస్ట్ చేసిన భద్రాద్రి కొత్తగూడెంకు చెందిన కొండబత్తుల పవన్‌కుమార్ అనే యువకుడు ప్రస్తుతం కూకట్‌పల్లిలోని బాలాజీనగర్‌లో నివాసముంటున్నాడు. కొంతమంది యువతుల పే ర్లతో ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ నకిలీ ఖాతాలను సృష్టించి సైదాబాద్‌లో మోసాలకు పాల్పడుతున్నాడు. ఈ ఖాతాల ద్వారా వివిధ వ్యక్తులకు ఫ్రెండ్ లేదా ఫాలో రిక్వెస్ట్‌లు పంపి, వారిలో అమ్మాయిలా చాటింగ్ ప్రారంభించి.. క్రమంగా లైంగిక సంభాషణల వైపు మళ్లిస్తాడు. ఆ తర్వాత ఇతరుల నగ్న చిత్రాలను పంపి, బాధితుల నుంచి కూడా వారి నగ్నఫొటోలను సేకరిస్తాడు. ఇలా సేకరించిన నగ్న ఫొటోలు, వీడియోలను తన ఫోన్‌లో , ఇతర సోషల్‌మీడియా ఖాతాలలో భద్రపరుస్తాడు. ఆ తరువాత ఆ అమ్మాయి.. పవన్‌ను తన అన్నగా చాటింగ్‌లో పరిచయం చేస్తుంది. ఆ రకంగా పవన్ రంగంలోకి దిగి కాల్స్, వాట్సాప్, సోషల్‌మీడియా ద్వారా బాధితులను సంప్రదిస్తాడు. కొందరిని వ్యక్తిగతంగా కూడా కలుస్తాడు. బాధితుల నగ్నఫొటోలు, వీడియోలను చూపిస్తూ తన చెల్లెలితో పీఎస్‌లో ఫిర్యాదు చేయిస్తానని బెదిరించి డబ్బులు వసూలు చేస్తాడు. ప్రధానంగా యువకులతో పరిచయం పెంచుకుని నగ్న ఫొటోలు, వీడియోలు సేకరించేవాడు. నగ్నఫొటోలు బయటపెడతానంటూ నిందితుడు పలువురిని బెదిరించినట్లు పోలీసుల విచారణలో తేలింది. సోషల్‌మీడియాలో చాటింగ్ ద్వారా పరిచయం చేసుకుని పోలీసు అధికారిని ట్రాప్ చేసినట్లు గుర్తించామని, యువతి సోదరుడుగా పరిచయం చేసుకుని వసూళ్లకు పాల్పడ్డాడని డీసీపీ తెలిపారు. నిందితుడు చేసిన పలు నేరాల కారణంగా మొత్తం రూ. 25.16లక్షల

మిగతా 2లో



6లో

# చెన్నూర్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- 15వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి
- రోడ్డు బాధితులకు 70 షాపుల కేటాయింపునకు ఆదేశం.. 100 పడకల ఆసుపత్రి తనిఖీ



# రెండు రోజులు మోస్తరు వానలు

**సోమవారం ఉదయం నుంచి రాత్రి వరకు నగరంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 34.3డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రతలు 23.2డిగ్రీలు, గాలిలో తేమ 58శాతంగా నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు.**

# లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డ్ కాలనీ సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక: జోనల్ కమిషనర్‌ను కలసిన సొసైటీ అసోసియేషన్ ప్రతినిధులు

గండిపేట(క్రైమ్ మిర్రర్): రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డ్ కాలనీని మోడల్ కాలనీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కాలనీ సొసైటీ అసోసియేషన్ ప్రతినిధులు ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డ్ కాలనీ సొసైటీ అసోసియేషన్ ప్రెసిడెంట్ డి. రమేష్ ముదిరాజ్ నేతృత్వంలోని కమిటీ ప్రతినిధి బృందం రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, కాలనీలో నెలకొన్న పలు మౌలిక సమస్యలపై సమగ్రమైన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సొసైటీ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, ప్రస్తుతం కాలనీలో అంతర్గత రహదారుల నిర్మాణం చివరి దశకు చేరుకుందని వివరించారు. కాలనీవాసులు, చిన్నారులు, వృద్ధుల ఆరోగ్యకరమైన సమయం కోసం నూతనంగా పార్కు, అలాగే సామాజిక శుభకార్యాలు జరుపుకోవడానికి వీలుగా కమ్యూనిటీ హాల్‌ను కేటాయించాలని జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. అంతేకాకుండా జీహెచ్ఎంసీ పరిధిలోకి వచ్చినప్పటికీ కాలనీ వైశాల్యానికి తగినట్లుగా పారిశుధ్య కార్మికులు (జీహెచ్ఎంసీ క్లీనింగ్ సిబ్బంది) లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వెంటనే సిబ్బంది సంఖ్యను (లేబర్ స్ట్రెంత్) పెంచి క్రమం తప్పకుండా శుభ్రపరిచేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



అలాగే 100 ఫీట్ల విస్తారమైన రహదారిని వాకింగ్ స్ట్రీట్‌గా అభివృద్ధి చేయాలని, కాలనీ అంతటా వెలుగులు నింపేందుకు కొత్త వీధిదీపాలను అమర్చడంతో పాటు, పాడైన పాత లైట్లకు త్వరితగతిన రిపేర్లు చేపట్టాలని స్పష్టం చేశారు. ప్రధాన రహదారి వెంట పాదచారులు సురక్షితంగా ప్రయాణించేందుకు ఇరువైపులా ఫుట్‌పాత్ (ప్లాట్‌ఫామ్) నిర్మాణం పూర్తి చేయాలని, రహదారి మధ్యలో పచ్చదనం పెంపొందించేందుకు ప్రాధాన్యతనిస్తూ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని కోరారు. కాలనీ ప్రతినిధి బృందం నివేదించిన అంశాలపై జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అత్యంత సానుకూలంగా స్పందించారు. లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డ్ కాలనీలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచేందుకు, మౌలిక సదుపాయాల కల్పనకు తగిన ప్రణాళికతో ముందడుగు వేస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు క్షేత్రస్థాయి పరిశీలన జరిపి తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అసోసియేషన్ ప్రెసిడెంట్ డి. రమేష్ ముదిరాజ్, వైస్ ప్రెసిడెంట్స్ విజయలక్ష్మి మిశ్రా, ముత్యాల వినోద్ కుమార్, జనరల్ సెక్రటరీ తాడంకి కిషోర్ బాబు, కమిటీ సభ్యులు జానకిరామ్ తదితర సొసైటీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. సమస్యల పరిష్కారానికి జోనల్ కమిషనర్ తక్షణమే స్పందించడం పట్ల కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



# దేవీ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంద్రారెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చత్రపతి శివాజీ ఆరెకటిక సంఘం ఆధ్వర్యంలో లెనిన్ నగర్ లో ఏర్పాటు చేసిన మండపంలోని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, భక్తి శ్రద్ధలతో నిర్వహించే ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందించడంతోపాటు పరస్పర ఐక్యత సోదర భావాన్ని బలోపేతం చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు అందే కార్ వెంకటేష్, కార్యదర్శి బాలరాజు, మధుకర్, బిఆర్ఎస్ మహిళా నాయకురాలు జమాల్పూర్ సునీత బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరి ప్రాణాల్ని బలిగొన్న అతివేగం.. అలియాబాద్‌లో అర్ధరాత్రి ఘటన

శామీర్ పేట్, అక్టోబర్ 19 : అతివేగం ఇద్దరు వలసకూలీల ప్రాణాలను బలికొంది. ఈ సంఘటన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జినోమ్ వాలీ పోలీస్ స్టేషన్ పరిధి అలియాబాద్ లో అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. జార్ఖండ్ కు చెందిన కాస్మోస్ మార్కి (22) అలియాబాద్ లో నివాసం ఉంటున్నాడు. సుమిత్ కుళ్లు (23) బాలానగర్ లో ఉంటూ ఈ ఇద్దరు అలియాబాద్ మునిసిపల్ పరిధిలోని డైనమిక్ కంపెనీలో పనిచేస్తున్నారు. కంపెనీ దసరా దావత్ కు వెళ్లి తిరిగి ఆదివారం అర్ధరాత్రి బైక్ పై అలియాబాద్ లోని రూమ్ కి వస్తున్నారు. మార్గ మధ్యలో అలియాబాద్ బ్రింద రెడ్డి కన్వెన్షన్ ముందు అతివేగంగా వస్తున్న వీరి బైక్ చెట్టుకు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు శవ పంచనామా నిర్వహించి పోస్ట్ మార్టం నిమిత్తం దవాఖానకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ గురువయ్య గౌడ్ తెలిపారు.



# రూల్స్ బ్రేక్ చేసేందుకు.. ఫేక్ నంబర్ ప్లేట్లపై పోలీసుల ఫోకస్

**100 వాహనాలను గుర్తింపు..**

**క్రిమినల్ కేసులు నమోదు, పలు వాహనాలు సీజ్**




వాహనాల రిజిస్ట్రేషన్ నంబర్ల దుర్వినియోగాన్ని అరికట్టడానికి, ట్రాఫిక్ నిబంధనల అమలును మరింత కఠినతరం చేయడానికి హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు నకిలీ, ఫోర్జరీ, మార్పులు చేసిన, అనధికారిక రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్లను ప్రదర్శించే వాహనాలపై ప్రత్యేక తనిఖీ డ్రైవ్ చేపట్టారు. వాహన గుర్తింపును దాచడం, ట్రాఫిక్ చలాన్ల నుంచి తప్పించుకోవడం, చట్టబద్ధమైన నిబంధనలను ఉల్లంఘించడం కోసం నకిలీ నంబర్ ప్లేట్లను ఉపయోగిస్తున్నారనే ఫిర్యాదులు పెరుగుతున్న నేపథ్యంలో ఈ ప్రత్యేక తనిఖీ డ్రైవ్‌ను చేపట్టామని పోలీసులు తెలిపారు. గత 8నెలల కాలంలో మొత్తం 100 క్రిమినల్ కేసులు నమోదు చేసి, 100 వాహనాలను సీజ్ చేశారు. సీజ్ అయిన వాహనాల్లో 88 టూవీలర్స్, 12 ఫోర్‌వీలర్స్ ఉన్నాయి. ట్రాఫిక్ సిబ్బంది ఇటువంటి ఉల్లంఘనలను గుర్తించడానికి నిరంతరం నిఘా ఉంచుతుందని, ఉల్లంఘించినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మోటారు వాహనాల చట్టం ప్రకారం హెచ్ఎస్ఆర్‌పీ నిబంధనలకు అనుగుణంగా ప్రతీ వాహనదారుడు తమ నంబర్‌ప్లేట్లను అమర్చుకోవాలని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు.

# యువతిగా నటిస్తూ హనీట్రాప్

మేర బాధితులు నష్టపోయినట్లు పోలీసుల దర్యాప్తులో వెలుగుచూసింది. నిందితుడు తన నకిలీ ఖాతాల్లో ఎక్కువగా కోల్‌కతాకు చెందిన చందన అనే అమ్మాయి ఫొటోలను ఉపయోగిస్తున్నట్లు గుర్తించి ఆ అమ్మాయిని అప్రమత్తం చేశామని డీసీపీ తెలిపారు. నిందితుడు వెయ్యి మందికిపైగా వ్యక్తులతో చాటింగ్ చేసినట్లుగా పోలీసుల విచారణలో గుర్తించారు. 82 మందికి వారి నగ్నఫొటోలు, వీడియోలు పంపించారని, 13 ఫేక్ ఇన్‌స్టాగ్రామ్, 14 ఫేక్ ఫేస్‌బుక్ ఐడీలు నిర్వహిస్తున్నట్లు గుర్తించామని తెలిపారు. బాధితుల్లో ఏపీ, కేరళ, తమిళనాడు, కర్ణాటక, పంజాబ్ రాష్ట్రాలకు చెందిన వారితో పాటు దుబాయ్, టర్కీ, పాకిస్తాన్, కెనడా దేశాలకు చెందిన వారు తొమ్మిదిమంది ఉన్నారన్నారు. నిందితుడి నుంచి మూడు సెల్‌ఫోన్లు, 3 సిమ్‌కార్డులు, ల్యాప్‌టాప్, పెన్‌డ్రైవ్‌ను స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు. హనీట్రాప్‌లో చిక్కుకున్నవారిలో డాక్టర్లు, వ్యాపారవేత్తలు, లెక్చరర్లు, ప్రైవేటు ఉద్యోగులు, డెలివరీబాయ్స్, గిగ్ డ్రైవర్లు ఉన్నారు. ఈ కేసు దర్యాప్తులో వేలాది వాట్సాప్ చాటింగ్‌లు ఉన్నాయని, నిందితుడి జాబితాలో వందల మంది బాధితులు ఉన్నట్లు తెలుస్తోంది. పోలీసు అధికారిని బ్లాక్‌మెయిల్ చేసిన క్రమంలో ఆయన పోలీసులను ఆశ్రయించడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. రంగంలోకి దిగిన సైదాబాద్ పోలీసులు సాంకేతిక ఆధారాల సాయంతో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సమావేశంలో చార్మినార్‌జోన్ అడిషనల్ డీసీపీ మజీద్, సైదాబాద్ డివిజన్ ఏసీపీ సోమవెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## నీటికోసం..ఉకోండీ సర్పంచ్ తిప్పలు

**ట్యాంకర్లతో ఇంటింటికి నీరు అందిస్తున్న సర్పంచ్**

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** నీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతుండటంతో ఉకోండీ సర్పంచ్ పోలగోని విజయలక్ష్మి సైదులు గౌడ్ గ్రామ ప్రజలకు నీరు అందించేందుకు అనేక పాట్లు పడుతున్నారు..గతంలో 20 గంటలు ఉండేది ఇప్పుడు 8 గంటలు కరెంట్ లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు.వర్షాలు లేక భూగర్భజలాలు ఎండిపోయి నీరు లేక అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ,గ్రామ పంచాయతీ ట్యాంకర్ మరియు కిరాయి నీటి ట్యాంకర్ తో ఇంటి ఇంటికి నీరు అందించడం జరుగుతుంది అని,నీటిని గ్రామ ప్రజలు పొదుపుగా వాడాలని గ్రామస్థులను కోరారు.

## పేకాట స్థావరాలపై టాస్క్‌ఫోర్స్ దాడులు

**ఆరుగురి అరెస్టు.. రూ.86,230 నగదు స్వాధీనం**

**మందమర్రి, అక్టోబర్ 19 ( క్రైమ్ మిర్రర్)** :మందమర్రి శివారు ప్రాంతాల్లో పేకాట స్థావరాలపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఆరుగురిని అరెస్టు చేసి, వారి నుంచి రూ.86,230 నగదు, ఆరు సెల్‌ఫోన్లు, ఒక ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మందమర్రి శివారులో డబ్బులు పందెంగా పెట్టి పేకాట ఆడుతున్నట్లు నార్కోటిక్ టీమ్/టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాసరావుకు సమాచారం అందింది. ఆయన ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ దీకొండ రమేష్, ఆర్ఎస్ఐ ప్రవీణ్ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు.ఈ సందర్భంగా పేకాట ఆడుతున్న బెల్లంపల్లి (శాంతిఖని)కి చెందిన వడ్డే కుమార్, సోమగూడెంకు చెందిన దురిశెట్టి శ్రీనివాస్, కొట్టే కిషోర్, మందమర్రికి చెందిన కర్ణ వెంకటేష్, యాపల్‌కు చెందిన సల్లు సతీష్, మెదారానికి చెందిన సల్ల సాధానందాన్ని అదుపులోకి తీసుకున్నారు.అనంతరం నిందితులతో పాటు స్వాధీనం చేసుకున్న నగదు, సెల్‌ఫోన్లు, ద్విచక్రవాహనాన్ని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం మందమర్రి పోలీసులకు అప్పగించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.




# ఏఐకేఎస్ ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయండి

**సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్**




**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** నవంబర్ 15, 16, 17,18 తేదీల్లో నల్గొండ పట్టణంలో జరిగే అఖిల భారత కిసాన్ సభ (ఏఐ కె ఎస్) జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్ కార్యకర్తలకు,నాయకులకు రైతులకు పిలుపునిచ్చారు.. స్థానిక బీరోలు గ్రామంలో మహాసభల జయప్రదానికి ఆర్థిక సహకారాన్ని అడుగుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, అయినా పంటలు పండించకుండా ఆగటం లేదని, రైతు దేశానికి వెన్నెముక అని చెబుతున్న ప్రభుత్వాలు రైతులు పట్టించుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సమస్యల పరిష్కారం కోసం ఏఐకేఎస్ అనేక పోరాటాలు నిర్వహిస్తుందని ఈ పోరాటాల్లో రైతులు ప్రజలు భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈ మహాసభలో చర్చించి భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు చేసేందుకు రూపకల్పన చేయబోతున్నారని ఆయన అన్నారు. అందుకే ఈ మహాసభలు ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో అత్యంత ప్రతిష్టాత్మకమైనవని అందుకే మహాసభల జయప్రదానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా తిరుమలయపాలెం మండలంలో గ్రామ గ్రామాన ప్రచారం నిర్వహించి రైతుల ప్రజలను చైతన్య పరిచి మహాసభల బహిరంగ సభకు తరలించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు రైతు సంఘం నాయకులు తుళ్లూరు నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు నేరుసుల వెంకటేశ్వర్లు, సిఐటియు మండల నాయకుడు కోడి లింగయ్య, పార్టీ మండల నాయకులు గోపోసు రవి, శాఖ కార్యదర్శి కొత్తపల్లి దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తవక్కల్ పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలి

**అదనపు కలెక్టర్ రాములుకు ప్రజావాణిలో విద్యార్థి నాయకుల ఫిర్యాదు**



**మంచిర్యాల అక్టోబర్ 19 (క్రైమ్ మిర్రర్):** రామకృష్ణాపూర్, మందమర్రి, మంచిర్యాల ప్రాంతాల్లోని తవక్కల్ విద్యాసంస్థల్లో జరుగుతున్న నిబంధనల ఉల్లంఘనలపై సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాములును కలిసి ఏబీవీపీ, యుఎస్ఎఫ్ఐ నాయకులు ఆధారాలతో కూడిన వినతిపత్రం అందజేశారు.దసరా సెలవుల్లో నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహించడాన్ని ప్రశ్నించేందుకు వెళ్లిన తమపై తవక్కల్ విద్యాసంస్థల ఛైర్మన్ అబ్దుల్ అజీజ్, సిబ్బంది భౌతిక దాడికి పాల్పడ్డారని నాయకులు ఫిర్యాదు చేశారు. అత్యంత దురుసుగా ప్రవర్తిస్తూ బెదిరింపులకు దిగారని ఆరోపించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు, ఫోటోలను అదనపు కలెక్టర్‌కు చూపించి వివరించారు.మందమర్రిలోని తవక్కల్ పాఠశాల భవనాన్ని చెరువు బఫర్‌జోన్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించారని, మంచిర్యాలలోని పాఠశాలను బస్సులు కూడా వెళ్లలేని ఇరుకైన వీధిలో నిర్వహిస్తున్నారని అధికారులు విచారణ జరిపించాలని కోరారు.రామకృష్ణాపూర్‌లో విద్యార్థి నాయకులపై దాడి చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు, ఆ విద్యాసంస్థల గుర్తింపును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను పరిష్కరించకపోతే విద్యాశాఖ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ అంశంపై స్పందించిన అదనపు కలెక్టర్ విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా అధ్యక్షుడు దెబ్బటి అరుణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల సన్నీ గౌడ్, యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి, నాయకులు సాయితేజ, అరవింద్, దుర్గ ప్రసాద్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలు.. సంస్కృతుల సమ్మేళనం...

**శ్రీరాంనగర్‌లో వైభవంగా సద్దుల బతుకమ్మ సంబరాలు..**



**క్రైమ్ మిర్రర్ శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, శ్రీరాంనగర్ డివిజన్ సీ బ్లాక్‌లోని అభయాంజనేయ స్వామి దేవాలయం, శ్రీరాంనగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా సినీ యాక్టర్ నాగులు (కొమరక్క), శ్రీరాంనగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌ఛార్జ్ సానె విజయ్ కుమార్ రెడ్డి దంపతులు పాల్గొని అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ ఆడపడుచులందరికీ, ముఖ్యంగా శ్రీరాంనగర్ డివిజన్ ప్రజలకు దసరా, సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ సాంస్కృతిక ప్రతీక అయిన బతుకమ్మ తల్లి దీవెనలు, దుర్గాదేవి ఆశీస్సులు అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంనగర్ కాలనీ అధ్యక్షులు బట్టి బాలగౌడ్, జనరల్ సెక్రటరీ దిడ్డిగం రాజేందర్ గుప్తా, వర్కింగ్ ప్రెసిడెంట్ రవికిరణ్, ఆలయ జనరల్ సెక్రటరీ రంజిత్ సాగర్, వైస్ ప్రెసిడెంట్ ఈశ్వర్ గౌడ్, అబ్దుల్ నబీ, సలహాదారులు దుర్గయ్య, నరసింహాచారి, హరి, నాగరాజు గుప్తా, ప్రసాద్ తదితరులతో పాటు కాలనీవాసులు, ఆలయ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏదుల జలాశయం నుంచి డిండి ఎత్తిపోతలకు నీళ్లివ్వాలి

రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు సాగర్ల మల్లేష్.



**మునుగోడు క్రైమ్ మిర్రర్:** నల్లగొండ జిల్లాలోని కరువు పీడిత ప్రాంతాలకు సాగు, తాగునీరు అందించేందుకు ఉద్దేశించిన డిండి ఎత్తిపోతల పథకం పనులను ప్రభుత్వం వెంటనే పూర్తి చేయాలని రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు సాగర్ల మల్లేష్ డిమాండ్ చేశారు. ఏదుల జలాశయం నుంచి డిండి ఎత్తిపోతల పథకానికి నీటిని విడుదల చేయాలని కోరారు. సోమవారం మునుగోడు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సాగర్ల మల్లేష్ మాట్లాడుతూ.. డిండి ఎత్తిపోతల పథకం పూర్తయితే నల్లగొండ జిల్లాలోని మెట్ట ప్రాంతాల రైతులకు సాగునీటి భరోసా లభిస్తుందన్నారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేసి, భూసేకరణ, అనుమతులు తదితర సమస్యలను పరిష్కరించి ప్రాజెక్టును అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ప్రాజెక్టు పూర్తికాకపోవడంతో రైతులు సాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.డిండి ఎత్తిపోతల పథకం ద్వారా శ్రీశైలం జలాశయం నుంచి వరద జలాలను ఎత్తిపోసి సుమారు 3.61 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని ప్రతిపాదించారని తెలిపారు. 30 టీఎంసీల నీటిని 60 రోజుల పాటు రోజుకు 0.50 టీఎంసీల చొప్పున తరలించేలా ప్రణాళిక రూపొందించారని పేర్కొన్నారు. ఈ పథకంలో భాగంగా శివన్నగూడెం, కిష్టరాంపల్లి, సింగరాజుపల్లి, గొట్టిముక్కుల జలాశయాల నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయని, ప్రధాన కాల్వ పనులు కూడా కొనసాగుతున్నాయని తెలిపారు. మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.మునుగోడు, దేవరకొండ ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో ఫ్లోరైడ్ సమస్య తీవ్రంగా ఉందని సాగర్ల మల్లేష్ ఆవేదన వ్యక్తం చేశారు. సురక్షిత తాగునీరు అందక ప్రజలు అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ ప్రాంతాలకు రక్షిత తాగునీటితో పాటు సాగునీరు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. డిండి ఎత్తిపోతల పథకం పూర్తయితే కరువు పరిస్థితులను అధిగమించడంతో పాటు రైతులకు సాగునీటి సౌకర్యం మెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి డిండి ఎత్తిపోతల పథకం పనులను పూర్తి చేయాలని, ఏదుల జలాశయం నుంచి పథకానికి నీటిని అందించే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతుల ప్రయోజనాల కోసం, ఈ ప్రాంత ప్రజలకు సాగు, తాగునీటి హక్కులు సాధించే వరకు పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ ఉద్యమంలో రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కమిటీ సభ్యులు మిర్యాల భరత్, వరికుప్పల ముత్యాలు, యాస రాణి శ్రీను , కట్ట ఆంజనేయులు , జిల్లా పెళ్లి యాదయ్య , సిహెచ్ శ్రీను , తదితరులు పాల్గొన్నారు.

# రాంపూర్‌లో క్రీడా సందడి.. వాలీబాల్, కబడ్డీ టోర్నమెంట్లు ప్రారంభం



గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యం

-సర్పంచ్ వట్టెల నిర్మల--శ్రీశైలం యాదవ్

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (తలకొండపల్లి):** గ్రామీణ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామంలో వాలీబాల్, కబడ్డీ టోర్నమెంట్లను సోమవారం గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ ప్రారంభించారు. గ్రామ యువకులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహం ప్రదర్శించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. క్రీడలు యువత శారీరక దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతోమంది ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నారని, వారికి తగిన ప్రోత్సాహం, అవకాశాలు కల్పిస్తే మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో రాణించగలరని పేర్కొన్నారు. యువత చదువుతో పాటు క్రీడలపైనా ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. రాంపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు క్రీడారంగంలోనూ ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని సర్పంచ్ తెలిపారు. గ్రామంలో క్రీడలకు అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని, యువ క్రీడాకారులకు అండగా ఉంటూ వారి ప్రతిభను వెలికితీసేందుకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. వాలీబాల్, కబడ్డీ పోటీల నిర్వహణతో యువతలో ఐక్యత, క్రమశిక్షణ, పట్టుదల, జట్టుగా పనిచేసే తత్వం పెంపొందుతాయని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు క్రీడాకారులు ఉత్సాహంగా సిద్ధమయ్యారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి టోర్నమెంట్లు నిర్వహించడం ద్వారా యువతలో క్రీడల పట్ల ఆసక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సప్పిడి ఆంజనేయులు, వార్డు సభ్యులు కాకి రాము, చంద్రకళ సుధాకర్, తిక్కల జంగయ్య, చెరువు జనరల్ సెక్రటరీ చిల్లం శేఖర్, డైరెక్టర్ తిక్కల మహేష్, మాజీ సర్పంచ్ డి. యాదయ్య, మాజీ ఎంపీటీసీ కటికల యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ యెన్నం మోహన్ రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు మీసాల ఆంజనేయులు పాల్గొన్నారు. అలాగే వాలీబాల్ నిర్వాహకులు బాలు, నందు, చింటూ, శివ, కబడ్డీ నిర్వాహకులు శేఖర్, శివలింగం, నందు, శ్రీశైలం, సంతోష్, శ్రావణ్, చందు, రామకృష్ణ, గ్రామ పెద్దలు రొయ్యల రమేష్, ముక్తాల మల్లేష్, రమేష్, గ్రామ యువకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## పాపిరెడ్డి కాలనీలో సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న అనిల్ కుమార్ యాదవ్..

**క్రైమ్ మిర్రర్ శేరిలింగంపల్లి:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్లో భాగమైన బతుకమ్మ పండుగ సందర్భంగా సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీలో ఏర్పాటు చేసిన పలు సద్దుల బతుకమ్మ కార్యక్రమాల్లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలతో ఆడిపాడారు.

## పోచమ్మ దేవాలయంలో దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేసిన సీ.ఐ కె.వి సుబ్బారావు...



**ప్రభాత సూర్య మాదాపూర్:** గుట్టల బేగంపేట ప్రాంతంలోని పోచమ్మ దేవాలయంలో నెలకొల్పిన దుర్గామాతకు మాదాపూర్ ఇన్స్పెక్టర్ కె.వి సుబ్బారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై సురేష్ కుమార్‌తో కలిసి సీఐ సుబ్బారావు పూజల్లో పాల్గొని, అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పోలీసు సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## శిల్పారామం లో అలరించిన 'నవ దుర్గ' కూచిపూడి నృత్య ప్రదర్శన

**క్రైమ్ మిర్రర్ మాదాపూర్:** శిల్పారామం మాదాపూర్‌లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా కూచిపూడి నాట్య గురువు శ్రీమతి రేణుక ప్రభాకర్ శిష్య బృందం ప్రదర్శించిన "నవ దుర్గ" కూచిపూడి నృత్య ప్రదర్శన ప్రేక్షకులను ఎంతగానో అలరించింది. నవరాత్రుల సందర్భంగా బాలాత్రిపురసుందరి, శైలపుత్రి, బ్రహ్మచారిణి, చంద్రఘంట, కూష్మాండ, లలిత, స్కందమాత, కాత్యాయని, దుర్గగా అవతరించి దుష్ట రాక్షసులను సంహరించి, రాజరాజేశ్వరిగా కొలువుతీరి భక్తులను చల్లగా చూసే అమ్మవారి కథలను కళాకారులు చక్కగా అభినయించారు. ఈ ప్రదర్శనలో లాస్య, లోహిత, మాధురి, ప్రవల్లిక, భార్గవి, హన్సిత, శ్రేయ, సహస్ర తదితర కళాకారులు పాల్గొని తమ నృత్య ప్రతిభతో మెప్పించారు.



## ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు

**-దసరా పండుగ ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలి..**

**-చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి**



**క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:-** చౌటుప్పల్ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే విజయదశమి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో విజయాలు, సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే దసరా పండుగను ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని కోరారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖశాంతులు వెల్లివిరియాలని, ప్రజలందరికీ మంచి జరగాలని, సమాజంలో ఐక్యత, సోదరభావం మరింత పెంపొందాలని వారు ఆకాంక్షించారు.

## చిట్యాల మున్సిపాలిటీ ప్రజలకు దసరా శుభాకాంక్షలు

**మున్సిపల్ చైర్మన్ పందిరి గీతా రమేష్**



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేసిన మున్సిపల్ చైర్మన్ పందిరి గీతా రమేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి పై అమ్మవారి అనుగ్రహం ఉండి సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ప్రతి ఒక్కరు ఉండాలని మున్సిపల్ చైర్మన్ పందిరి గీతా రమేష్ కోరారు.

## నీటి కోసం ప్రతి ఒక్కరు ముందడుగు వేయాలి : ఈ ఎల్ వి భాస్కర్

**మునుగోడులో అంబరానంటిన బతుకమ్మ వేడుకలు**

**మునుగోడు క్రైమ్ మిర్రర్;** అందరం కలిస్తే మన నీళ్ళు మనకు వస్తాయి అని ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ అన్నారు.మునుగోడు రేణుకా ఎల్లమ్మ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. .కొట్లాడి తెలంగాణ ఎట్లా తెచ్చుకున్నామో శివన్నగూడెం ప్రాజెక్ట్ కు నీరు తెచ్చుకుందాం అని,ఒక్కరితో కాదు పది మందిమీ ఐక్యతతో కలిసి నీరు తెచ్చుకునేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు..మండల కేంద్రంలో రాచకొండ దసరా ఉత్సవాల్లో భాగంగా రాచకొండ ఉత్సవ సమితి మరియు ఈ యల్ వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. మన తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే పూల పండగ బతుకమ్మ పండుగ అని గుర్తుకు తెచ్చారు..కమిటీ సభ్యులు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సీఎం పర్యటనకు ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు పూర్తి

**భద్రత, మౌలిక వసతుల కల్పనలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి**

**పర్యటన ప్రాంతాలను పరిశీలించిన సీఎం భద్రతాధికారులు, కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్**




**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం, వంగూరు మండలంలోని తన స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో నిర్వహించే దసరా వేడుకల్లో పాల్గొననున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పర్యటన ఏర్పాట్లను పూర్తి చేసిందని కలెక్టర్ తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భద్రత, రవాణా, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి భద్రతాధికారులు, జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, ముఖ్యమంత్రి సోదరుడు కృష్ణా రెడ్డి, సోమవారం కొండారెడ్డిపల్లిని సందర్శించి పర్యటన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం కొండారెడ్డిపల్లిలో దసరా వేడుకల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని కట్ట మైసమ్మ దేవాలయం, ఆంజనేయ స్వామి దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అనంతరం సాయంత్రం దసరా సంప్రదాయంలో భాగంగా గ్రామ సరిహద్దులో ఉన్న జమ్మి చెట్టు వద్దకు పాదయాత్రగా వెళ్లి ప్రత్యేక పూజలు చేయనున్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ఆయా ప్రాంతాల్లో అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి భద్రతాధికారులు, జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, ఐడబ్ల్యూఓ ఎస్పీ రామ్ చందర్ తదితరులు కొండారెడ్డిపల్లిలో ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రాంతాలను పరిశీలించారు. ఆలయాలు, జమ్మి చెట్టు వద్ద నిర్వహించనున్న కార్యక్రమాల ప్రదేశాలను సందర్శించి అక్కడి పరిస్థితులను సమీక్షించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా చేపట్టాల్సిన భద్రతా చర్యలు, వాహనాల రాకపోకల నిర్వహణ, ప్రజల రాకపోకలకు అవసరమైన మార్గాలు, కార్యక్రమాల ప్రాంగణాల్లో కల్పించాల్సిన సౌకర్యాలపై అధికారులతో చర్చించారు. పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న పనుల పురోగతిని పరిశీలించి, పూర్తిచేయాల్సిన పనులపై సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం కొండారెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఆదర్శ్ సురభి అధ్యక్షతన ముఖ్యమంత్రి పర్యటన భద్రతపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రా, అదనపు కలెక్టర్లు బి. చెన్నయ్య, దేవ సహాయం, తదితరులతో కలిసి వివిధ శాఖల అధికారులతో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా శాఖల వారీగా చేపట్టాల్సిన పనులు, అధికారులకు అప్పగించిన బాధ్యతలు, ఏర్పాట్ల ప్రస్తుత స్థితిగతులను సమీక్షించారు. పర్యటనకు అవసరమైన పనులను సకాలంలో పూర్తి చేయడంతోపాటు, వివిధ శాఖల మధ్య సమన్వయం ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి భద్రతాధికారులుసూచించారు. సమీక్ష సమావేశంలో కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ప్రతి శాఖ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. భద్రతా ఏర్పాట్లతోపాటు పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, రవాణా సదుపాయాలు, పర్యటన ప్రాంతాల పరిశుభ్రత, కార్యక్రమాల ప్రాంగణాల సిద్ధతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు. గ్రామానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని, చేపట్టిన పనులను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఏర్పాట్లలో ఏవైనా సమస్యలు ఎదురైతే చివరి నిమిషం వరకు వేచి చూడకుండా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పోలీసు అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్‌కు, సంబంధిత పోలీసు అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో భద్రతా చర్యలను పకడ్బందీగా అమలు చేయాలని, వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించాలని పేర్కొన్నారు. కార్యక్రమాల నిర్వహణ సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఏవైనా లోటుపాట్లు గుర్తిస్తే తక్షణమే సరిదిద్దాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను సజావుగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి భద్రత అధికారి శ్రీధర్ రెడ్డి, అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయికి చెందిన వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సాధుల బతుకమ్మ సందర్భంగా కొత్తగూడెంలో ఘనంగా బోనాల కార్యక్రమం



**క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం:-** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కూర్మ కొత్తగూడెం గ్రామంలోని బొడ్రాయి వద్ద శ్రీ దుర్గామాత అమ్మవారి సన్నిధిలో సాధుల బతుకమ్మ సందర్భంగా నిర్వహించిన బోనాల కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన రాచకొండ గణేష్ కి ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా, తమ అద్భుతమైన కళాప్రదర్శనతో భక్తుల్లో ఉత్సాహాన్ని నింపిన ఒగ్గు కళాబృందానికి, డప్పు కళాకారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వారి ప్రదర్శనలు కార్యక్రమానికి మరింత శోభను తీసుకొచ్చాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు, సహకరించిన ప్రతి ఒక్కరికీ శ్రీ దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజల ఐకమత్యంతో భవిష్యత్తులోనూ మరిన్ని ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. శ్రీ దుర్గామాత అమ్మవారి ఆశీస్సులతో కొత్తగూడెం గ్రామం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సమృద్ధిగా వర్ధిల్లాలని, గ్రామ ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని కమిటీ సభ్యులు ఆకాంక్షించారు. ఇట్లు: శ్రీ దుర్గామాత ఉత్సవ కమిటీ -- కొత్తగూడెం

## నాదబ్రహ్మోత్సవం-26లో తొమ్మిదో రోజు.. శ్రీనిధి స్వరార్చన...




**క్రైమ్ మిర్రర్ కొండాపూర్:** అన్నమయ్యపురం: అన్నమాచార్య భావనా వాహిని ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాదబ్రహ్మోత్సవం-26 తొమ్మిదో రోజు కార్యక్రమం భక్తి సంగీత వైభవంతో ఘనంగా జరిగింది. ప్రముఖ నేపథ్య గాయని శ్రీమతి శ్రీనిధి తిరుమల అన్నమాచార్య సంకీర్తనలను మధురంగా ఆలపించి శ్రోతలను భక్తిరసంలో ముంచెత్తారు. సాయంత్రం 4:30 గంటలకు విష్ణు సహస్రనామం, లక్ష్మీ అష్టోత్తరం, అన్నమాచార్య అష్టోత్తరం, లలితా సహస్రనామ పారాయణాలతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం శ్రీనిధి తిరుమల “ఆమెతో ఏమి జగదానంద కారక, బ్రహ్మ కడిగిన పాదము, “బ్రహ్మమొక్కటే”, “అదివో అల్లదివో” తదితర సంకీర్తనలను ఆలపించి ఆకట్టుకున్నారు. ఆమెకు రాజేశ్వరరావు కీబోర్డుపై, అజయ్ తబలాపై వాయిద్య సహకారం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పద్మభూషణ్ డా. కె.ఐ. వరప్రసాద్ రెడ్డి, తెలుగు టైమ్స్ సంపాదకులు చెన్నూరు సుబ్బారావు హాజరయ్యారు. అన్నమయ్య సంకీర్తనల ప్రచారంలో పద్మశ్రీ డా. శోభారాజు చేస్తున్న సేవలు చిరస్మరణీయమని వారు కొనియాడారు. యువ కళాకారులను ప్రోత్సహిస్తూ అన్నమాచార్య భావనా వాహిని చేస్తున్న కృషి ఆదర్శప్రాయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమం ముగింపులో శ్రీ స్వరసిద్ది వేంకటేశ్వర స్వామికి మంగళహారతి సమర్పించి, భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

## కన్నులపండువగా దేవి నవరాత్రి వేడుకలు

**అమ్మవార్లకు చైర్‌పర్సన్ దంపతుల ప్రత్యేక పూజలు**



**రామకృష్ణాపూర్ అక్టోబర్ 19 (క్రైమ్ మిర్రర్):** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో దేవీ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ దంపతులు పలు వార్డుల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 11వ వార్డు శివాజీనగర్‌లో శివాజీ మండలి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన అమ్మవారిని, 12వ వార్డు కాకతీయ కాలనీలోని మహంకాళి ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా మండలి, ఆలయ కమిటీ సభ్యులు చైర్‌పర్సన్ దంపతులను శాలువాలతో సత్కరించారు. అనంతరం 20వ వార్డు సుభాష్ మార్కెట్‌లోని ఆది కనకదుర్గ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించారు. 17వ వార్డు శ్రీనివాసనగర్‌లో బాలమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గాహోమంలో పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో మాజీ కౌన్సిలర్ రామిడి ఉమాదేవి, సీనియర్ నాయకులు మంద వేణుగోపాల్, పైథరి ఓదెలు, యువజన నాయకులు గోనె రాజేందర్, మణి, పొన్నం హరీష్, శ్రీకాంత్, తిరుపతి, మహిళా నాయకురాలు భానేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూర్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- 15వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి
- రోడ్డు బాధితులకు 70 షాపుల కేటాయింపునకు ఆదేశం.. 100 పడకల ఆసుపత్రి తనిఖీ





**మంచిర్యాల అక్టోబర్ 19 (క్రైమ్ మిర్రర్):** చెన్నూర్ పట్టణాన్ని ఆధునిక సౌకర్యాలతో తీర్చిదిద్ది, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు పూర్తి ప్రాధాన్యం ఇస్తున్నామని రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. సోమవారం పట్టణంలోని 15వ వార్డులో అధికారులతో కలిసి పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పట్టణాభివృద్ధికి, రోడ్డు విస్తరణ పనులకు ప్రజలు అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. రోడ్డు విస్తరణ నిమిత్తం డి.ఎం.ఎఫ్.టి. నిధుల నుంచి రూ.50 లక్షలు మంజూరు చేశామని తెలిపారు. విస్తరణలో దుకాణాలు కోల్పోయిన వ్యాపారులకు ప్రత్యామ్నాయంగా 70 షాపులను కేటాయిస్తామని, స్లాట్ల వారీగా కేటాయింపు ప్రక్రియను నిర్వహించి 3, 4 నెలల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. లారీల రాకపోకలతో తలెత్తుతున్న ట్రాఫిక్ సమస్యలను నివారించేందుకు రూ.1.60 కోట్లతో బైపాస్ రహదారి నిర్మాణాన్ని పరిశీలిస్తున్నామన్నారు. డ్రైనేజీలు, రోడ్లు, మార్కెట్లు తదితర మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. గోదావరి పుష్కరాల పనులకు రూ.6 కోట్లు, చెన్నూర్ శివాలయ అభివృద్ధికి రూ.17 కోట్ల ప్రతిపాదనలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలో సి.సి. డ్రైనేజీల నిర్మాణం చేపట్టి పారిశుద్ధ్యాన్ని మెరుగుపరుస్తామన్నారు. వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి రూ.20 లక్షలు కేటాయించామని.. నాన్-వెజ్ మార్కెట్, ప్రజా మరుగుదొడ్లు, ముదిరాజ్, మైనారిటీ, గౌడ కులస్తుల కమ్యూనిటీ భవనాల నిర్మాణాలను త్వరలోనే చేపడతామని హామీ ఇచ్చారు. విద్యారంగానికి మొదటి ప్రాధాన్యం ఇస్తున్నామని, సోమనపల్లి వద్ద రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులు ప్రారంభించామని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 20 లక్షల మంది విద్యార్థులకు ఉదయం అల్పాహార పథకం అందిస్తున్నామని, పౌష్టికాహారంతో విద్యార్థుల ఆరోగ్యాన్ని, చదువుపై ఏకాగ్రతను మెరుగుపరిచేందుకే ఈ పథకం దోహదపడుతుందని వివరించారు.

**ఆసుపత్రిలో సేవలు మెరుగుపరచాలి**

అనంతరం పట్టణంలోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని మంత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్యాజువాలిటీ విభాగం, అత్యవసర వైద్య సేవలను పరిశీలించి, సిబ్బంది హాజరు వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యులు సమన్వయంతో పనిచేసి రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రిలో మందులు, అవసరమైన వైద్య పరికరాల కొరత లేకుండా చూడాలని, ఆర్‌ఓ ప్లాంట్ ద్వారా రోగులకు, వారి సహాయకులకు శుద్ధి చేసిన తాగునీరు అందించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో భాగంగా పట్టణంలోని మధన పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూతన ఆలయ కమిటీ చైర్‌పర్సన్ సతీష్, పాలకవర్గ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ మల్లికార్జున్, చెన్నూర్ మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, చైర్‌పర్సన్ పెద్దింటి పద్మ, డిసిహెచ్‌ఎస్ డాక్టర్ కోటేశ్వర్ రావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ పాలనలోనే బతుకమ్మ పండుగకు ప్రపంచవ్యాప్త గుర్తింపు

**వేడుక ఏదైనా కేసీఆర్ పాటలతోనే : సబితా ఇంద్రారెడ్డి**



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని చందనం చెరువు వద్ద మాజీ కార్పొరేటర్ మదారి రమేష్, లార్డ్స్ విద్యాసంస్థల చైర్మన్ సిద్దాల బీరప్ప, జ్ఞానదీప్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన సద్దుల బతుకమ్మ సంబరాల్లో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె తెలంగాణ ఆడపడుచులకు సద్దుల బతుకమ్మ, విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను రాష్ట్రవ్యాప్తంగా మహిళలు అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారని తెలిపారు. బతుకమ్మ పండుగకు ప్రపంచవ్యాప్త గుర్తింపు తీసుకొచ్చిన ఘనత కేసీఆర్‌దే, తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగకు విశేష గుర్తింపు తీసుకొచ్చి, ప్రపంచంలోని నలుమూలలకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పిన ఘనత మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కే దక్కుతుందని, కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రతి ఇంటి ఆడపడుచుకు బతుకమ్మ చీరలు అందించారని గుర్తుచేశారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం బతుకమ్మ చీరలు కూడా అందించలేని పరిస్థితి నెలకొందని, వినాయక నిమజ్జన వేడుకల నుంచి నేటి బతుకమ్మ సంబరాల వరకు తెలంగాణలో ఎక్కడ చూసినా 'సారే కావాలంటున్నారే' వంటి కేసీఆర్ పాటలు మారుమోగుతున్నాయని, ప్రజల్లో కేసీఆర్‌పై ఉన్న అభిమానానికి, బీఆర్ఎస్ పాలనపై ఉన్న ఆదరణకు ఇవి నిదర్శనమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో మళ్లీ కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ సద్దుల బతుకమ్మ వేడుకల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ ఉత్సాహంగా సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పడకల్‌లో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

- సర్పంచ్ దొకూరి సునీత ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు
- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ పండుగ
- పడకల్ సర్పంచ్ దొకూరి సునీత ప్రభాకర్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (తలకొండపల్లి):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలు తలకొండపల్లి మండలం పడకల్ గ్రామంలో ఉత్సాహంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ దొకూరి సునీత ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, గౌరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బతుకమ్మ పండుగ మహిళల ఐక్యతకు, ప్రకృతి ఆరాధనకు, తెలంగాణ సంస్కృతి వైభవానికి ప్రతీకగా నిలుస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కులమతాలు, భేదాభిప్రాయాలను పక్కనపెట్టి ఆడపడుచులంతా ఒక్కచోట చేరి బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో సంబరాలు జరుపుకోవడం పండుగ ప్రత్యేకతగా నిలిచింది. పూలతో కొలువుదీరిన బతుకమ్మల చుట్టూ మహిళలు సంప్రదాయబద్ధంగా ఆడిపాడుతూ గ్రామంలో పండుగ వాతావరణాన్ని నింపారు. పసుపు గౌరమ్మకు పూజలు నిర్వహించి కుటుంబాలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దొకూరి సునీత ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు, ప్రకృతిపై ఉన్న అపారమైన భక్తికి ప్రతీక అని పేర్కొన్నారు. తరతరాలుగా వస్తున్న మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇటువంటి పండుగలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. పడకల్ గ్రామ ప్రజలందరి జీవితాల్లో బతుకమ్మ పండుగ కొత్త వెలుగులు నింపాలని, ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలని, గ్రామం సుభిక్షంగా ఉండాలని గౌరమ్మను ప్రార్థిస్తూ గ్రామ ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.



## మైసిగండిలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

- వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ ప్రేమ జవహర్ లాల్ నాయక్

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (కడ్తాల్):** కడ్తాల్ మండలం మైసిగండి గ్రామంలో బతుకమ్మ సంబరాలు ఉత్సాహంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ సంబరాలు జరుపుకున్నారు. పండుగ వాతావరణంతో గ్రామంలో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, పద్మశ్రీ, గ్రామ సర్పంచ్ ప్రేమ జవహర్ లాల్ నాయక్, ఉపసర్పంచ్ హీరాసింగ్ నాయక్ పాల్గొన్నారు. అలాగే సరోజ, కిషన్ లక్ష్మి, రాము కవిత, సునీత, భోని, కమిలి, దోలి, బుజ్జి, జాముని, లక్ష్మమ్మ, ఉమా, మంజు, అమూల్య, కీర్తి తదితరులు పాల్గొని బతుకమ్మ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు బతుకమ్మ పాటలతో సందడి చేస్తూ తెలంగాణ సంప్రదాయాలను చాటిచెప్పారు. గ్రామంలో ఐక్యత, సోదరభావం వెల్లివిరిసేలా వేడుకలు సాగాయి.

## విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో ప్రైవేట్ ఉద్యోగికి విద్యుత్ షాక్

విద్యుత్ షాక్‌తో యువకుడికి తీవ్ర గాయాలు

లైన్‌మెన్ నిర్లక్ష్యమే కారణమని బాధితుడి కుటుంబ సభ్యుల ఆరోపణ



**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 19:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం నస్తీపూర్ గేటు వద్ద విద్యుత్ స్తంభంపై పనులు చేస్తుండగా జహంగీర్ (20) అనే ప్రైవేట్ ఉద్యోగి విద్యుత్ షాక్‌కు గురై తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అతడిని మెరుగైన వైద్యం కోసం కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అక్కడ చికిత్స పొందుతున్నట్లు సమాచారం. ఈ ప్రమాదానికి కాసాల లైన్‌మెన్ మహేష్ నిర్లక్ష్యమే కారణమని బాధితుడి కుటుంబ సభ్యులు ఆరోపించారు. విద్యుత్ పనులు నిర్వహించే సమయంలో భద్రతా ప్రమాణాలు పాటించారా? ప్రమాదం జరగడానికి గల కారణాలేంటి? అనే అంశాలపై విద్యుత్ శాఖ అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. విద్యుత్ స్తంభాలపై పనులు చేసే సిబ్బంది ప్రాణాలకు భద్రత కల్పించడం సంబంధిత అధికారుల బాధ్యత అని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ప్రమాదానికి గల కారణాలను నిష్పక్షపాతంగా విచారించి, నిర్లక్ష్యం ఉన్నట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే జహంగీర్‌కు మెరుగైన వైద్యం అందేలా అధికారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. విద్యుత్ పనుల సమయంలో భద్రతా నిబంధనలు పక్కాగా అమలు చేయాలని, ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. అయితే ప్రమాదానికి గల అసలు కారణాలు, నిర్లక్ష్యంపై వచ్చిన ఆరోపణల వాస్తవాలు అధికారుల విచారణలో తేలాల్సి ఉంది.

# రాష్ట్ర పక్షి పాలపిట్టను ప్రకృతిలోనే చూద్దాం

- ప్రకృతిని ప్రేమించు .. పాలపిట్టను కాపాడు..
- నాంపల్లి మండలం అటవి శాఖ



**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** దసరా పర్వదినం రాష్ట్ర పక్షి పాలపిట్టలకు దుర్దినం కాకూడదు. రాష్ట్ర పక్షి పాలపిట్టను ప్రకృతిలోనే చూద్దాం. తెలంగాణ రాష్ట్ర పక్షి పాలపిట్టను సంరక్షించడం మనందరి బాధ్యత. పాలపిట్టలను బంధించడం, డెక్కలు కత్తిరించడం, దారాలతో కట్టివేయడం, వాటి స్వేచ్ఛకు భంగం కలిగించడం వంటి చర్యలు చట్టప్రకారం శిక్షార్హం. పక్షుల సంరక్షణే ప్రకృతి పరిరక్షణకు తొలి అడుగు. పాలపిట్టను పట్టుకోవడం నేరం రెక్కలు కత్తిరించవద్దు, దారాలతో బంధించవద్దు, ప్రకృతిని నాశనం చేయవద్దు, అడవుల్లో స్వేచ్ఛగా ఎగరనివ్వండి, మన కీర్తి... మన గౌరవం పాలపిట్టను కాపాడుదాం. తెలంగాణ సంస్కృతిని నిలబెట్టుదాం పక్షులను అక్రమంగా పట్టుకోవడం, బంధించడం వాటిపై క్రూరత్వానికి పాల్పడం చేయడం గమనించినట్లయితే, వెంటనే సమాచారం ఇవ్వండి. టోల్ ఫ్రీ నంబర్ 1800 - 425 - 5364 అటవీశాఖ హెల్ప్ లైన్ ప్రకృతిని ప్రేమించు .. పాలపిట్టను కాపాడు.. తెలంగాణ గౌరవాన్ని నిరిబెట్టు- పాలపిట్టను రక్షించు..... పాలపిట్టను బంధించడం నేరం రెక్కలు కత్తిరించవద్దులతో బంధించవద్దు, అనవసరంగా హింసించవద్దు, వన్యప్రాణులను మన వనసంపదగా భావిద్దాం... వాటి సంరక్షణ మన అందరి బాధ్యత. తెలంగాణ అటవీ శాఖ నల్లగొండ జిల్లా ఆదేశానుసారం మునుగోడు నియోజకవర్గం అటవీ శాఖ ఆధ్వర్యంలో నాంపల్లి మండల స్థాయిలో పల్లె పల్లెల్లోని పురవీధులలో గోడపత్రికలను నాంపల్లి మండల అటవీ శాఖ సిబ్బంది ద్వారా గోడలకు అంటించడం, ప్రచారం నిర్వహించారు.

# ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను తక్షణమే క్రమబద్ధీకరించాలి

కలెక్టరేట్ ఎదుట దీక్షకు సంఘీభావం తెలిపిన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి



**మంచిర్యాల అక్టోబర్ 19 క్రైమ్ మిర్రర్:** ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి, వారి ఉద్యోగాలను తక్షణమే క్రమబద్ధీకరించాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి డిమాండ్ చేశారు. ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కోరుతూ మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు చేపట్టిన దీక్షా శిబిరాన్ని ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు ఇచ్చిన హామీని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని అన్నారు. ప్రజారోగ్యం కోసం కష్టపడి పనిచేస్తున్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు బీజేపీ అండగా ఉంటుందని, వారి పోరాటానికి పూర్తి మద్దతు ఇస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఎన్‌హెచ్‌ఎం కింద తన వాటా నిధులను సకాలంలో విడుదల చేస్తున్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులను చెల్లించడంలో జాప్యం చేస్తోందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, వారి ఉద్యోగాలను క్రమబద్ధీకరించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బేర సత్యనారాయణ, కుర్రె చక్రి, అమిరిశెట్టి రాజ్‌కుమార్, పల్లి రాకేష్, ఈర్ల సదానందం తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణగిరి పాదాలగుట్టపై మరో ఆధ్యాత్మిక ఘట్టానికి శ్రీకారం

**నేడు పంచవర్ణ నీలకంఠేశ్వర స్వామి ఆలయానికి భూమిపూజ**

**నవంబర్ 16న శ్రీ పంచవర్ణ నీలకంఠేశ్వర స్వామి ప్రతిష్ఠాపనకు ఏర్పాట్లు**



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలం గుబ్బడి పత్తేపురం గ్రామ శివారులోని సనాతన కృష్ణగిరి పాదాలగుట్టపై మరో ఆధ్యాత్మిక ఘట్టానికి శ్రీకారం చుట్టారు. దేవీ నవరాత్రుల సందర్భంగా సోమవారం శ్రీ పంచవర్ణ నీలకంఠేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. నర్మదా నదిలో లభించిన పంచవర్ణ శివలింగాన్ని గుట్టపై ప్రతిష్ఠించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. నవంబర్ 16న స్వామివారి ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

**రాధాకృష్ణ ఆలయంతో ప్రారంభమైన ఆధ్యాత్మిక సేవలు**

శంకర్‌పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు, బీజేపీ ఎండోమెంట్స్ సెల్ ధార్మిక విభాగం రంగారెడ్డి జిల్లా రూరల్ జాయింట్ కన్వీనర్ ఆర్. నరేష్ కుమార్ (సతీష్ కుమార్), ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కార్తీక్, జనరల్ సెక్రటరీ వేణేంద్ర చారి ఆధ్వర్యంలో గత సంవత్సరం కృష్ణగిరి పాదాలగుట్ట వద్ద రాధాకృష్ణ గోమాత సహిత ఆలయ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు, యువతీ యువకుల సహకారంతో ఇంజనీర్ లక్ష్మణ్ పర్యవేక్షణలో పనులకు శ్రీకారం చుట్టారు. ఈ ఏడాది మార్చి 23, 24 తేదీల్లో రాధాకృష్ణ గోమాత సహిత ఆలయ ప్రారంభోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన వికారాబాద్ జిల్లా బీజేపీ సీనియర్ నాయకుడు, సేంద్రియ వ్యవసాయ ప్రోత్సాహకుడు సదానంద రెడ్డి సూచన మేరకు గుట్టపై గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అప్పటి నుంచి ప్రతి పౌర్ణమికి భక్తులు గిరిప్రదక్షిణలు నిర్వహిస్తున్నారు.

**కృష్ణ పాదాల ప్రతిష్ఠతో మరింత ప్రాధాన్యం**

కృష్ణగిరి పాదాలగుట్టకు పూర్వ వైభవం తీసుకురావాలనే సంకల్పంతో నరేష్ కుమార్ కుటుంబ సభ్యులు, మిత్రులు ముందుకు వచ్చారు. దివంగత సాయిలు, పద్మమ్మల కుమార్తె కళావతి, వారి కుమారుడు శ్రీరాము సహకారంతో జూన్ 29, 2026న పౌర్ణమి సందర్భంగా గుట్టపై రెండు అడుగుల కృష్ణ పాదాలను శాస్త్రోక్తంగా ప్రతిష్ఠించారు. నాని పంతులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అప్పటి నుంచి గుట్టపై పౌర్ణమి గిరిప్రదక్షిణలు, హోమాలు, పండితుల ఆధ్వర్యంలో వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.

**నర్మదా పంచవర్ణ శివలింగ ప్రతిష్ఠకు సంకల్పం**

కృష్ణ పాదాల పక్కనే గుట్టపై శ్రీ పంచవర్ణ నీలకంఠేశ్వర స్వామి శివలింగాన్ని ప్రతిష్ఠించాలనే సంకల్పంతో తదుపరి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. శంకర్‌పల్లి సేవా ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ ఖానాపూర్ కార్తీక్, పి. నర్సింహారెడ్డి కుటుంబ సభ్యులు, అమెరికాలో నివసిస్తున్న దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు.

హిందూ ధార్మిక సంప్రదాయాల్లో శివారాధనకు ఉన్న ప్రాధాన్యాన్ని చాటిచెప్పేలా నర్మదా నదికి చెందిన పంచవర్ణ శివలింగాన్ని ప్రతిష్ఠించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సోమవారం నిర్వహించిన భూమిపూజతో ఆలయ నిర్మాణ కార్యక్రమానికి అధికారికంగా శ్రీకారం చుట్టారు.

**భక్తుల సహకారంతో ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి**

కృష్ణగిరి పాదాలగుట్టను ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో నరేష్ కుమార్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు కలిసి పనిచేస్తున్నారు. గిరిప్రదక్షిణలు, పూజలు, హోమాల ద్వారా ఈ ప్రాంతానికి మరింత ఆధ్యాత్మిక ప్రాధాన్యం తీసుకురావడానికి కృషి చేస్తున్నారు. ఈ భూమిపూజ కార్యక్రమంలో శంకర్‌పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్. నరేష్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ కార్తీక్, వేద పాఠక పండితులు కేదార్ ఆచార్యులు పాల్గొని పూజలు నిర్వహించారు. గ్రామ పెద్దలు ముదిరాజ్ జంగయ్య, ఆర్. రాజు, భూపతిరెడ్డి, శ్రీనివాస్, బైండ్ల జగదీవ్, రమేష్, కాశీ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాజన్న సారథ్యంలో మునుగోడు మోడల్ నియోజకవర్గం కానుంది

**ప్రజలందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు**

**మేకల సాగర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ చండూరు మండల అధ్యక్షుడు**

**చండూరు, క్రైమ్ మిర్రర్:** పేదల పెన్నిది, అపర దాన కర్ణుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సారథ్యంలో మునుగోడు రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా మారనుందని చండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేకల సాగర్‌రెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాప్రభుత్వమని పేదల పక్షపాతి అని తెలిపారు. ఉచిత కరెంటు, ఫ్రీ బస్సు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీల పెంపు ఇలా చెప్పుకుంటు పోతే ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. అభివృద్ధికి, సంక్షేమానికి తగిన ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతుందన్నారు. ఎల్ నినో ప్రభావంతో రైతాంగం ఇబ్బందుల్లో ఉందని త్వరలోనే వర్షాలు కురిసి రైతులందరు సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నట్లు తెలియజేశారు. చండూరు మండల ప్రాంత అభివృద్ధితో పాటు పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యకర్తలకు తాను ఎపుడు అందుబాటులో ఉంటానని ఏ ఆపద, సమస్య వచ్చిన తనకు నేరుగా సంప్రదించవచ్చని తెలియజేశారు.






# దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న కంజర్ల కృష్ణమూర్తి...

**క్రైమ్ మిర్రర్ శేరిలింగంపల్లి :** పటాన్‌చెరు నియోజకవర్గంలో గల భారతీనగర్ డివిజన్‌లో నిర్వహించిన సుమారు 19 దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో బీజేపీ సంగారెడ్డి జిల్లా స్పోర్ట్స్ సెల్ కన్వీనర్ కంజర్ల కృష్ణమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి అలంకరణ, అన్నప్రసాద వితరణకు ఆర్థిక సహాయం అందించారు. ప్రజలందరిపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలని, భారతదేశం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో సునంద కృష్ణమూర్తి, రాజేందర్ చారి, సాయి, వెంకట హర్ష తదితరులు పాల్గొన్నారు.

# పాలపిట్టను చూస్తే చాలు, కానీ...చంపితే జైలే!

**దసరా వేళ పాలపిట్ట వేటపై ప్రభుత్వం సీరియస్ వార్నింగ్ --- పట్టుబడితే కఠిన శిక్ష తప్పదు**

**పాలపిట్టను బంధిస్తే రూ.25 వేలు జరిమానా, 3 ఏళ్ల జైలు శిక్ష!**

**ఫారెస్ట్ అధికారి ప్రభాకర్ హెచ్చరిక...!**





**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** దసరా పండుగ సమీపిస్తున్న వేళ రాష్ట్ర ప్రభుత్వం, అటవీ శాఖ కీలక హెచ్చరిక జారీ చేసింది. దసరా రోజున పాలపిట్ట దర్శనం శుభప్రదమని భావించి, కొంతమంది పాలపిట్టలను పట్టుకొని, బంధించి, అమ్మకానికి పెట్టడం, హింసించడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు. ఇలా చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని ప్రభుత్వం స్పష్టం చేసింది. వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద కేసు నమోదు పాలపిట్ట (×అంఋఅ =శ్రీశ్రీవతీ) షెడ్యూల్-4 కింద రక్షిత పక్షి. దీనిని వేటాడడం, పట్టుకోవడం, బంధించడం, కొనడం, అమ్మడం వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 ప్రకారం నేరం. నిబంధనలు ఉల్లంఘించిన వారికి 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష, రూ.25,000 వరకు జరిమానా విధించే అవకాశం ఉందని అటవీ శాఖ అధికారులు హెచ్చరించారు. దసరా సందర్భంగా పాలపిట్టలను పట్టుకొని జాతరల్లో, రోడ్లపై ప్రదర్శిస్తూ డబ్బులు వసూలు చేసే వారిపై ప్రత్యేక నిఘా పెట్టామని, అటవీ శాఖ, పోలీస్ శాఖ సంయుక్తంగా తనిఖీలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలకు ఫారెస్ట్ అధికారుల విజ్ఞప్తి పాలపిట్టను ప్రకృతిలోనే చూసి ఆనందించాలని, వాటిని బంధించి హింసించవద్దని, ఎవరైనా పాలపిట్టలను విక్రయిస్తున్నట్లు, బంధించినట్లు కనిపిస్తే వెంటనే ఫారెస్ట్ టోల్ ఫ్రీ నంబర్ 1800-425-5364 కు లేదా 100 కు సమాచారం ఇవ్వాలని అధికారులు కోరారు.